
# దినం గడిచిందే లెక్క



పి. శ్రీరామమూర్తి

ముసలితనంలో తిండిలేని దానిమీద ఆకలితో కాళ్లు తేలిపోతూ బజారెంట నెమ్మదిగా నడుస్తున్న వెంకడికి కోమటి చెంచయ్య యిల్లు జ్ఞాపకం వచ్చేసరికి గుండె గుభేలుమంది. వెనక్కు తిరిగి వెళ్ళిపోదామనుకున్నాడు. కాని వూళ్లోకి వెళ్లాలి. ఏ మారాజు యింటికయినా పోయి కాళ్లా వేళ్లా పడి కాసిని గింజలు తెచ్చుకోకపోతే పొయ్యిలో పిల్లి లేవదు. మంచంలో ముసిలిది మూసిన కన్ను తెరవకుండా పడుంటుంది. ఏ వైద్యుడి దగ్గరనుంచయినా కాస్త మందో మాకో లేకపోగా మిరియాల కషాయమన్నా గతిలేకుండా వుంది. పెద్దకూతురు చచ్చిపోతా తన మెడకు చుట్టిపోయిన పిల్లలిద్దరు చిందులు శివాలు తొక్కుతున్నారు. ఆఖరికి కాసిని గింజలయినా వుంటే ఏదో తిప్పల వుద్ది అనుకున్నాడు.

ప్రస్తుతం చెంచయ్య కంటబడకుండా వుంటే చచ్చే దేవతల కొలుపులన్నాడు కోడిపుంజు నయ్య లేకపోయినా కొబ్బరికాయన్నా కొడతానని మొక్కుకున్నాడు.

ఆఖరికి వేరే దారిలేక అడుగులో అడుగు వేసుకుంటూ గుండెలు గుప్పెట్లో పెట్టుకుని చెంచయ్య యింటికి తిన్నగా సమీపించాడు. ఏదో బేరంలో మాంచి వత్తిడిలో వున్నాడు చెంచయ్య. అదును కనిపెట్టి ముందుకు రెండు అంగలు సాచి యివతలకు పడ్డాడు. అంతటితో ఒక నిట్టూర్పు విడవటంతో వెంకడి ప్రాణం కాస్త తేలికపడింది. పాపం ఆ ఘడియకు తిట్లు తినే యోగం తప్పింది వెంకడికి.

చెంచయ్యకు కట్టాల్సిన రూపాయిన్నరకు యింత అవస్థ పడాల్సొచ్చింది వెంకడు. కడసారి దాని వెళ్ళినాడు వీడి మూడు రూపాయిలు కట్టుకుని అరవీసెడు నువ్వులు అరువో సాడు చెంచయ్య. ఆ బాకీకి కనబడ్డచోటనల్లా నానాబూతులూ తిడతున్నాడు. రెక్కలమీద తీర్చుకుంటానని నమ్మించి అట్టట్టు ఆ రోజున తెచ్చిన అప్పులు యింకా అట్టా వుండయ్యి. తన రెండు రెక్కలు చల్లగా వుంటే తీర్చలేక పోతానన్న భయం లేదు వెంకడికి. ముసలాని రోగంలో ముంచుకు రావటంతో తను యే కూలినాలికన్నా కదలటానికి వీలు లేకుండా వుంది. కనపడ్డ చోటనల్లా చెంచయ్య కూసే బూతులకి తలకాయ వడిగిల వేసుకు తిరగాలిసొచ్చింది. రెక్కాడితేగాని డొక్కాడని బ్రతుకులకు యిట్టాటి అవస్థలొస్తే పడేబాధ యింతింతగాదు నిజంగా.

తర్వాత గింజలకోసం యే సరింటికి వెళ్దామా అని ఆలోచించి అనమయ్యగారి యింటికి దారిపట్టాడు వెంకడు. అంతకు తప్పితే యింకా యెవరింటికి వెళ్లటానికి మనస్కరించలా. వుండాలేకపోయినా ఆ మారాజే యింతమటుకు తన్ని కాస్త కనిపెట్టి వుంటున్నాడు. ఆ విశ్వాసం వెంకడికి పూర్తిగా వుంది.

"ఏమిరా! అంతా బాగా లేవు యెక్కడా?" అన్నాడు అనమయ్య, అరుగుమీద కూచుని పగ్గం తాడు పేనుకుంటూ.

"ఏవుంది దొర్రా!. ముసలానిపని అయిపోయింది. యింకో రోజుకి ఆశ లేదు. ఆఖరికి దాన్ని కాస్త కనిపెట్టుకుందామంటే అదే వుంటారు మంటుందో అని అదోక రోదుపు. దానిదగ్గరే పడుంటే యింటికాడ బువ్వలేదు. పైగా పిల్లలతో నానా యామశిరగా వుందయ్యా."

"ఏ రోజు చేసో పచ్చో బొంగరముంక అండదారేరురా. ఆడపిల్లలు గల నీ బోటోడి బ్రతుకు ఎప్పుడు అవస్థే" అన్నాడు అనమయ్య.

"అం లోకమీమ్మీద మాట అనుకుంటాంగాని దొర్రా! అప్పుమాత్రం సూత్తారా? ఎవళ్ళపాట కాళ్లు రెయ్యింబవళ్లు కొట్టుకున్నా భూడి సావదాయె? కాపోతే యిట్టాటి అవస్థలొచ్చినప్పుడు యేదో..."

"అంతే అనుకో. యెవడికాడు ఓపికుండన్నా

లు కష్టపడతాం. ఓపిక లేకపోతే తప్పనిసరి ఆళ్ళకే తప్పదు" అన్నాడు అనమయ్య.

"...అవునే దొర! రెండుకుంచాలు గింజలియ్యండి. ఏదో కూలో నాలో చేసి తీరుస్తా. యింటికాడ పిల్లలు నానాగోలగా వుంది—బువ్వ లేదు" అన్నాడు వెంకడు.

"మొన్న గరిశలోంచి తీసి ఆళ్ళకి వీళ్ళకి యిచ్చేశాం. విడిగా వుండయ్యా లేవోరా!...పట్టుకెళ్ళతావన్న మాటే గాని సరిగ్గాచేసి తీరవటమూ లేదూ—తేమీ వేదూ—యిప్పటికే చాలాగింజలు పట్టుకెళ్ళావు" అన్నాడు అనమయ్య.

"పనిచెయ్యకేం బాబు! యేదో యిబ్బందొచ్చింది గాని, లేకపోతే తమరిని మించి యెక్కడికి పోతాను పనికి."

"సరేలే దొడ్లోకి వెళ్ళి గరిశిగాడు వుంటాడు కొలిపించుకో. రెండుగుంచాలే—యిక లేవు—అంత మట్టుకు సరిపుచ్చుకో—అన్నీ తీర్చేదాక యిక యివ్వను."

వెంకడు మాటాడకుండా సంతోషంతో దొడ్లోకి వెళ్ళిపోయాడు. కొలిపించుకున్న గింజలు పై సంచిలో మూటగట్టుకుని యింటిముఖం పట్టాడు.

మళ్ళా దారిలో చెంచయ్య యిల్లు సమీపించింది. తిరిగి గుండెల్లో దడపుట్టింది వెంకడికి. ఏం జేస్తాడు? భుజంమీద మూట ముఖానికి అడ్డం పెట్టుకుని నడవటం మొదలెట్టాడు.

నల్లగా పోతవిగ్రహంలా పొట్ట బయటేసుకుని బేరం సద్దు అణగటంవల్ల రెండుకళ్ళూ బజారులోకి పెట్టి చూస్తున్న చెంచయ్యకు వెంకడు యెందుకు కనిపించడు? "ఊఁరే వెంకా!" అని పెద్ద కేకేశాడు చెంచయ్య.

ఆ కేక వెంకడి గుండెల్లో తుపాకి మోగినట్టయింది. వెనక్కి తిరిగాడు.

"ఏరా తప్పుడు తొత్తుకొడక! పట్టుకెళ్ళి దాచుంటే సరిపోయిందనుకున్నావంటరా?" అంటూ దుకాణంలోంచి లేచి బయటికి వచ్చాడు చెంచయ్య.

"ఇంటికాడ ముసల్ది లేవటంలేదయ్యా—నే నేడకి కూలికి పోటల్లేదు—లేకపోతే యిచ్చేసేవోణ్ణి." దినం గడిచింది లెక్కా—తనువు గడవాలిగాని? మళ్ళీ రొండోదపా యియ్యద్దూ?" అన్నాడు వెంకడు.

"నీ శ్రీరంగనీతులు కట్టిపెట్టి ఆ మూటక్కడ పెట్టు ముందు—ఊఁ—పెట్టు" అంటూ గద్దించాడు చెంచయ్య.

వెంకడు దిగాలుపడిపోయాడు. గుండె అంతా నీరయిపోయింది. తన కష్టసమయమన్నా కనిపెట్టకుండా చెంచయ్య అట్లా మాట్లాడతాంటే కోపంకూడావచ్చింది. గాని లాభంలేదు. వూళ్లో చాలామంది రైతులకు పెట్టుబళ్ళు పెడతాడు చెంచయ్య. చాలామంది మద్దతుచెప్పేవాళ్ళే. అటువంటి చెంచయ్యను తనబోటివాడు యేం చెయ్యగలడు?

"అంత నమ్మకం లేకుండా మాట్లాడతావేంటయ్యా?" అన్నాడు జాలిగా వెంకడు.

"నమ్మకం! మా నమ్మకంగల జాతిరా మీది! కాస్త చెయ్యి జారితే మళ్ళా మీదగ్గరనుంచి రావటానికి దేవుడు వరమియ్యవలసిందే!" అంటూ పళ్ళు నూరాడు చెంచయ్య.

వెంకడికి కష్టం కలిగింది. తిండి లేకపోయినా తనజాతి నీతిగల జాతి అన్నే అభిమానం వెంకడికి పూర్తిగా వుంది. "అట్లా నీదగ్గర పట్టుకెళ్లిన ప్రతోడు యెగ్గొడతాంటె నువ్వింత పెద్దోడివయ్యేవోడివిగాదులే!" అన్నాడు వెంకడు.

"ఛా!...మూట క్రిందపెట్టు—చూస్తాపోతే మేస్తాపోయినట్టుంది నీ పని" అంటూ మీదకు వెళ్ళాడు చెంచయ్య.

వెంకడికి రోషంవచ్చింది. అభిమానంగా మూట క్రిందపడేశాడు. "నీకు యియ్యాల్సివుంటేమట్టుకి యిట్టా నానాబూతులూ తిట్టి తీసుకుంటావా? నీ అప్పు యివ్వక అంత దేశం తెగించుకుపోతానా?" అన్నాడు వెంకడు.

"తిడతార్రా తంతారా — యివ్వాల్సివున్నప్పుడు?—పొయ్యి—లోపల పోసెయ్యి" అంటూ మూటలో గింజలు కాసిని లాక్కున్నాడు చెంచయ్య.

వెంకడు పైపంచె దులుపుకుని చేతులు వూగించుకుంటూ దివాళాగా యింటికి వెళ్ళాడు. పిల్లలు "ఏవేఁ తాత! ఆకలేస్తాందే?" అంటూ ఏడవటం మొదలెట్టారు.

అంత అనుభవంతో కూడిన హృదయమున్నా పిల్లలవంక చూడలేక కళ్లవెంట నీళ్ళు తిరిగాయి వెంకడికి. "తనువు గడిచిందే లెక్కగాదు—దినం గడిచిందే లెక్కగావుం" అంటూ గొణుక్కున్నాడు వెంకడు.